# ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి
- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



కొత్తపల్లి మండలంలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూర్ (కొత్తపల్లి), సెప్టెంబర్ 30: ముఖ్య మంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి ఇంటికీ ఏదో విధంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నదని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లి మండలంలోని నందిగామ గ్రామంలో రూ.10లక్షలతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణానికి, తిమ్మారెడ్డిపల్లిలో రోడ్డు, పాఠశాల భవనం మరమ్మతు పనులు, గోకుల్‌నగర్ గ్రామంలో ఈద్గా, ఖబరస్థాన్ ప్రహరీ , అల్లీపూర్ గ్రామంలో గోకుల్‌నగర్ నుంచి తిరుమలదేవుని ఆలయం వరకు రోడ్డు, ఆలయం వద్ద షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దశలవారీగా అభివృద్ధి చెందుతూ వచ్చిందన్నారు. దేశంలోని మిగితా రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సలీం,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి చూసి బీఆర్‌ఎస్‌లో చేరిక**

కోస్గి రూరల్, సెప్టెంబర్ 30: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి యువకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కోస్గి పట్టణానికి చెందిన మైనార్టీ యువకులు బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజేశ్ , స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సలీం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్షాల కళ్ల బొల్లి మాటలు ప్రజలు వినే పరిస్థితిలో లేరన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శాసం రామకృష్ణ, ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ తూం భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, నాయకులు వర ప్రసాద్, వెంకట్ నర్సింహులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోగినీలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండ

- అవగాహన సదస్సులో ఎమ్మెల్యే చిట్టెం



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్, సెప్టెంబర్ 30: జోగినీలకు ఎల్లప్పుడు అండగా ఉంటూ బారికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ మిర్మి ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏఆర్‌ఎం మినీ ఫంక్షన్ హాల్లో శనివారం జోగినీ వ్యవస్థపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో ఉన్న జోగినీ మహిళలకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జోగినీలు అన్ని రంగాల్లో రాణించే విధంగా వారికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభి నందనీయమన్నారు. ఊట్కూర్ మండలంలో 29 మంది జోగినీలకు గతంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించామన్నారు. ఆ స్థలంలో ప్యూరీఫైడ్‌రైస్ కర్మాగారం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. జోగినీల సమస్యలను పరిష్కరించే విధంగా త్వరలో సీఎం కేసీఆర్‌తో సమావేశం అవుతానని హామీ ఇచ్చారు. జోగినీలు ఇతరులు చెప్పేమాటలు విని మోస పోకూడదని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్, ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, నేరడుగం సర్పంచ్ అశోక్‌గౌడ్, ఓఎంఐఎఫ్ రాష్ట్ర మేనేజర్ సీహెచ్ ఎంజీరా డేవీస్, సభ్యులు శాంసన్, ఎస్.హాజమ్మ, ఆశమ్మ, నంగి నర్సింహులు, శాంతప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ

- ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి

ఊట్కూర్, సెప్టెంబర్ 30: తెలంగాణ ఆచార, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ అని ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి అన్నారు. శనివారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మహిళా ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు సంబురంగా నిర్వహించుకునేందుకు మండలానికి 13,592 చీరలు మంజూరయ్యాయని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూలతో దేవుడిని పూజించే ఘన చరిత్ర మన తెలంగాణ ప్రత్యేకమని పేర్కొన్నారు. అన్ని వర్గాల సమన్వయంతో బతుకమ్మ జరుపుకోవడం అదృష్టమన్నారు. అన్ని గ్రామాల్లో వాడ వాడలా బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహిస్తామని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం నిర్మల, సర్పంచులు సావిత్రమ్మ, యశోదమ్మ, సులోచన, సుమంగళ, మాణిక్యమ్మ, శంకరమ్మ, ఎంపీటీసీ లు పద్మ, షహనాజ్‌బేగం, జ్యోతి, అనిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అంజలి, గీత తదితరులు పాల్గొన్నారు.

## మహాసభకు తరలిన ఆర్యవైశ్యులు

మక్తల్ అర్బన్,సెప్టెంబర్ 30: ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు సుజేంద్రశెట్టి ఆధ్వర్యంలో శనివారం పట్టణ ఆర్యవైశ్యులు హైదరాబాద్‌లో జరుగనున్న ఆర్యవైశ్య మహాసభకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర కార్యదర్శి బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ శ్రీనివాసులు, పూరి వెంకటేశ్, కట్ట సురేశ్, జీఎన్.శెట్టి, పత్తి స్వామి, సోమ ప్రకాశ్, బిలకంటి వెంకటేశ్, సామన్ పల్లి నరేందర్, కె.వీరేశ్, చంద్రశేఖర్, బాలకృష్ణ, అఖిల్ తదితరులు ఉన్నారు.

## గొల్ల కురుమలకు ప్రభుత్వం చేయూత

దేవరకద్ర, సెప్టెంబర్ 30 : గొల్ల కురుమల ఆర్థికాభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేయూతనందిస్తున్నదని బీఆర్‌ఎస్ మాజీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మండలంలోని హాజిలాపూర్‌కు చెందిన గొల్లకురుమలకు మంజూరైన 6 యూనిట్ల గొర్రెలను శనివారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గొల్ల కురుమలను ఎవరూ పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గొల్లకురుమల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని అందులో భాగంగా సబ్సిడీ గొర్రెలను అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బుచ్చిరెడ్డి, మండల పశువైద్యాధికారి ఎండీ.జీసన్‌అలీ, బీఆర్‌ఎస్ మండల నాయకులు ఉమ్మిగారి వెంకటేశ్, మాజీ సర్పంచ్ భాస్కర్, ప్రభాకర్‌గౌడ్, శాంతకుమార్, కరుణాకర్, బాలయ్య, నర్సింహ పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన ఉండాలి



మరికల్‌లో మాట్లాడుతున్న అధికారులు

మాగనూర్ సెప్టెంబర్ 30: పౌర హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని పోలీస్, రెవెన్యూ అధికారులు అన్నారు. శనివారం మండలంలోని ఉజ్జలి గ్రామంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఎస్సై మన్నన్ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాల్లో ఉన్న అసమానతలు, అంటరానితనం, కుల వివక్షను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కులమతాల కతీతంగా అందరూ ఐకమత్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేశ్ , ఆర్ఐ శ్రీశైలం పాల్గొన్నారు

**మరికల్‌లో...**

మరికల్, సెప్టెంబర్ 30 : సమాజంలోని మానవులంతా సమానమేనని ఏఎస్సై శంకరయ్య, ఆర్ఐ శ్రీశైలంఅన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సివిల్ రైట్స్‌డే నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో రెండుగ్లాసుల పద్ధతి, అంటరానితనం రూపుమాపాలన్నారు. కులం,మతం పేర్లతో ఎవ్వరిని దూషించరాదన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ ద్వారా విరివిగా రుణాలు

- సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్‌గౌడ్

జడ్చర్ల, సెప్టెంబర్ 30: డీసీసీబీ జడ్చర్ల బ్రాంచ్ ద్వారా విరివిగా రుణాలు ఇవ్వనున్నట్లు బాదేపల్లి సింగింల్‌విండో చైర్మన్ పాలెం సుదర్శన్‌గౌడ్ రైతులకు సూచించారు. శనివారం జడ్చర్ల పీఏసీసీఎస్ కార్యాలయ ఆవరణలో చైర్మన్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీఏసీఎస్ ద్వారా నాగసాల గ్రామ సమీపంలో రూ. 1.84కోట్ల నాబార్డు నిధులతో చేపట్టిన గోదాంను త్వరలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. డీసీసీబీ ద్వారా రైతులకు డెయిరీఫాం, హౌజింగ్‌లోన్, పిల్లల చదువుల కోసం లోన్లు, తదితర వివిధ రకాల రుణాలను పీఏసీసీఎస్ ద్వారా ఇప్పించనున్నట్లు తెలిపారు. బాదేపల్లి సింగిల్‌విండోలో రుణాలు తీసుకున్న వారిలో ఇప్పటి వరకు 78మంది రైతులకు రుణమాఫీ అయ్యిందని వివరించారు. ఇంకా కొంత మందికి మాఫీ కావాల్సి ఉందన్నారు. రుణమాఫీ అయిన వారికి తిరిగి రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, సీఈవో యాదగిరి, డీసీసీబీ మేనేజర్ జాఫర్, డైరెక్టర్లు లక్ష్మమ్మ, మంగమ్మ, నర్సింహారెడ్డి, హతీరాం, మానిటరింగ్ డైరక్టర్ లక్ష్మీనర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

**మల్లెబోయిన్‌పల్లిలో**

జడ్చర్ల మండలంమల్లెబోయిన్‌పల్లి సింగిల్‌విండో కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జమాఖర్చులపై చర్చిడం జరిగింది. ఈ సమావేశంలో సింగిల్‌విండో అధ్యక్షుడు మల్లేశ్, ఉపాధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## సహకార సంఘం పటిష్టతకు సహకరించాలి

నవాబ్‌పేట, సెప్టెంబర్ 30 : సహకార సంఘం పటిష్టతకు అందరూ సహకరించాలని చైర్మన్ నర్సింహులు కోరారు. మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయ ఆవరణలో ఆయన అధ్యక్షతన శనివారం సహకార సంఘం మహాజన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార సంఘాలను బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సహకార సంఘంలో రుణాలు పొందిన 120 మంది రైతులకు రుణమాఫీ వచ్చినట్లు తెలిపారు. అలాగే రైతులకు ఎరువులు పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ భూపాల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గ్రీన్‌బోర్డులు వితరణ

నర్వ సెప్టెంబర్ 30: మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల అభివృద్ధిలో భాగంగా శనివారం బీఆర్‌ఎస్ మండల నాయకుడు, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు దండు అయ్యన్న రూ.15 వేల విలువగల గ్రీన్‌బోర్డులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ప్రదీప్, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అశోక్,ఉప సర్పంచ్ రాజారెడ్డి,గ్రామస్తులు,విద్యార్థులు ఉన్నారు.

## ఈవీఎంలపై అవగాహన

దేవరకద్ర, సెప్టెంబర్ 30 : మండల ంలోని పెద్ద గోప్లాపూర్‌లో శనివారం ఓటర్లకు ఈవీఎం, వీవీప్యాట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ బీ.శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఈవీఎంలో ఓటర్లతో ఓటు వేయించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎలక్ట్రోల్ అధికారి రాజేంద్రఅగ్రవాల్, ఆర్ఐ సురేశ్, ఎస్సై దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతా వివరాలు తీసుకోవాలి

జడ్చర్ల, సెప్టెంబర్ 30: రుణ మాఫీకి అర్హులైన రైతుల ఖాతాలు మూతబడితే వారి వివరాలను సేకరించాలని ఏడీఏ ఆంజనేయులు ఏవో, ఏఈవోలకు సూచించారు. శనివారం జడ్చర్లలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి, ఏఈవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎం కిసాన్‌సమ్మాన్‌కు ఈకేవైసీ చేయించడం, బీబీటీ బ్యాంకులలో ఖాతాలు మూతబడిన రైతుల నుంచి వివరాలు తీసుకోవాలని సూచించారు.

## 3న ఉమ్మడి జిల్లా సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక

మహబూబ్‌నగర్‌టౌన్,సెప్టెంబర్ 30: ఈ నెల 3న అండర్–19 ఉమ్మడి జిల్లా సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పాపిరెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. ఉద యం 9 గంటలకు అర్బన్ కేసీఆర్ ఏకో పార్క్ సమీపంలో గల కేశవరెడ్డి హై స్కూల్‌లో ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఇంటర్ బోనఫైడ్, పదోతరగతి మెమోతో పాటు గ్లౌజ్‌తో హాజరుకావాలన్నారు.

అలాగే ఈ నెల 3న అండర్–17 ఉమ్మడి జిల్లా సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమేశ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అర్బన్ కేసీఆర్ ఏకో పార్క్ సమీపంలో గల కేశవరెడ్డి హై స్కూల్‌లో ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఇంటర్‌బోనఫైడ్, ఆధార్‌కార్డుతోపాటు గ్లౌజ్‌తో హాజరుకావాలన్నారు. సమాచారం కోసం 9959220075, 9959016610 నెంబర్లను సంప్రందించాలని కోరారు.